AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
మంగళవారం 15, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 172 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## ఎస్సీ వర్గీకరణకు
# చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏండ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

2లో



తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది.

## పర్యావరణ విధ్వంసంలో
# కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



2లో



అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు.



## సన్నబియ్యంతో
# ఊరంతా పండగ

- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మి
- సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం రేవంత్ ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

2వ పేజీ



## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు.

# అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

### పూలమాలలు వేసి శ్రద్ధాంజలి
### ఘటించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.





2వ పేజీ

కంచెగచ్చిబౌలి భూముల వివాదం
## సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



2వ పేజీ

## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు

2వ పేజీ



## భూ భారతిపై అవగాహన పెంచుకోండి

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

# సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ–, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు– మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్దం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులతో పాటు– ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు– నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

**వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు**

**అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మీ**

**సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం రేవంత్ ఆనందం**

**ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఓ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మీ చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు.

**జంతువులను కూడా చంపలేదు**

**తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి**

**మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు.

# భూ భారతిపై అవగాహన పెంచుకోండి

**చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే**

**కలెక్టర్లతో సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి.. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి..ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

**వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు**

**ఎన్నో ఏండ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది**

**మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

**మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు**

**హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు**

**అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది**

**వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్**

**హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ**

**చండీఘడ్, అక్షిత ప్రతినిధి :**



అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం–2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు– వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి ముత్యాల బిక్షపతి జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చౌటుప్పల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోదుల జంగయ్య, పోచంపల్లి సెక్షన్ ఏఈ శ్రీనివాస్, అదనపు కార్యదర్శి కరెంటోతూ నరసింహ, కోశాధికారి మచ్చ లింగం, చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ చుక్క భాస్కర్, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ దేశాపాక అశోక్ కుమార్, చౌటుప్పల్ సెక్షన్ లీడర్ బొమ్మ కిరణ్ కుమార్, నారాయణపురం సెక్షన్ లీడర్ ఈసం శ్రీనివాస్, వలిగొండ సెక్షన్ లీడర్ దొడ్డి అశోక్ కుమార్, పోచంపల్లి సెక్షన్ లీడర్ దేశాపాక బాబు రామన్నపేట సెక్షన్ లీడర్ కొమ్ము సైదులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్వాప్నికుడు డా, బీ, ఆర్,అంబేద్కర్



వరంగల్, అక్షిత బ్యూరో:

సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకల సందర్భంగావరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ,అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసినివాళులు అర్పించిన వారిలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





రామన్నపేట అక్షిత ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జయంతి వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో బి జె పి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి జె పి సినియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరా చారి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము బిక్షపతి,నకిరేకంటి సుదర్శన్,కొడారి వెంకటేష్ యాదవ్,కూనూరు సుధాకర్,కానుకుర్తి అంజయ్య,రుద్రా గణేష్,గుంటోజు కృష్ణమాచారి పొట్లపెల్లి మురళి,నకిరేకంటి రవి,సంగిశెట్టి వేణుగోపాల్,వంగాల లక్ష్మణ్,మేడి మధు,బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ నూతన సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

చందానగర్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించినటువంటి సుంకరి విజయ్ ని సోమవారం రోజున పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# దేశాయిపేట లో ఘనంగా బాబా సాహెబ్ డా,అంబేద్కర్ జయంతి వేడుకలు

వరంగల్, అక్షిత బ్యూరో:



తెలంగాణ దళిత సేన,ప్రగతి బిల్డింగ్ అదర లేబర్ యూనియన్ ల ఆధ్వర్యం లో వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్ కొత్తూరి యాకేందర్,మేకల కరుణాకర్ ఎండీ బషీర్ ల ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్బంగా దేశాయిపేట సీ , కే,ఎం కాలేజీ ప్రధాన కూడలిలో ఘనముగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సురేష్ జోషి విచ్చేసారు. తదనంతరం సురేష్ జోషి మాట్లాడుతూ భారత పేదలకు ఆయన చేసిన గణనీయమైన కృషిని గుర్తుచేసుకోవడానికి గౌరవించడానికి భారతదేశం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం వెనుక ఆయన ప్రధాన జ్ఞాని. 1923లో, విద్య అవసరాన్ని వ్యాప్తి చేయడానికి మరియు తక్కువ ఆదాయ వర్గాల ఆర్థిక స్థితిని సుసంపన్నం చేయడానికి ఆయన బహిష్కృత హితకారిణి సభను స్థాపించారు. దేశంలో కులతత్వాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన ఒక సామాజిక ఉద్యమాన్ని ఆయన నడిపించారు. అర్చక వ్యతిరేక ఉద్యమం, ఆలయ ప్రవేశ ఉద్యమం, కుల వ్యతిరేక ఉద్యమం మొదలైన సామాజిక ఉద్యమాలను ఆయన ప్రారంభించారన్నారు,కార్మికుల హక్కుల సాధనకు ఎనిమిది గంటల పనికి కూడ రాజ్యాంగం లో వారి హక్కులు పొందు పరిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న, ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్, టీచర్ వేణు, జన్ను స్వామి, కాంగ్రెస్ నాయకులు జన్ను ఆదాము, జన్ను దయాకర్, జన్ను సొలొమోను, టీచర్స్ పేరుమాండ్ల ప్రభాకర్, మంద మనోహర్, డాక్టర్ పాలడుగుల సురేందర్ జేసి కోర్నెల్, జన్ను జాన్సన్, మదాసి ప్రభాకర్, జన్ను ప్రసాద్, గిన్నారం రాజు, పెండ్యాల కిషన్, జన్ను వేణు, పోగుల రాము, జన్ను సురేష్, కేదాసి అనిల్, కలకొట్ల చిరంజీవి, మంద వరప్రసాద్, మదాసి రాజు మేకల కరుణాకర్, చల్ల ప్రేమ్, జన్ను మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వరంగల్, అక్షిత బ్యూరో:

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ అదనపు డిసిపి సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలతో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## తలకొండపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

తలకొండపల్లి మండలంలో అంబేద్కర్ చౌరస్తా లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ తాజా సర్పంచ్ లలిత జ్యోత్తయ్య, చుక్కాపూర్ మాజీ సర్పంచ్ యాదయ్య, డేవిడ్ గారు,శంకర్,రవి, చంద్రకుమార్,మోకురాల అశోక్ గౌడ్, నాలోరిపల్లి వంశీ, చందు, పవన్ వాల్మీకి,మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఐఆర్‌ఏ అల్యూమినియం మూతల కంపెనీ ప్రారంభం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి

అక్షిత న్యూస్, మాడ్గులపల్లి/ (గుర్రంపోడు):

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలంలోని పాశం వారిగూడెం గ్రామానికి చెందిన పాశం వేణుగోపాల్ రెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ లోని కాప్రానవో దయ ఇండస్ట్రియల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐఆర్ఏ ఇండస్ట్రియల్స్, అల్యూమినియం మూతల కంపెనీని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన యువకులు ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఎదురు చూడకుండా పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించి తాము స్వయం ఉపాధి పొందటంతో పాటు మరో పదిమందికి ఉపాధి అవకాశం కల్పించి కష్టపడి పనిచేసి ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని అయన కోరారు. గుర్రంపొడు మండల యువకులు తమకు అనుభవం ఆసక్తి ఉన్నటువంటి ప్రతి రంగంలో అడుగు పెట్టి కష్టపడి పనిచేసి జీవితంలో తాము అనుకున్నది సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎంప్లాయిస్, యూనియన్ అధ్యక్షుడు మునికుంట్ల రాజేష్ రెడ్డితో పాటు భారతీయ రాష్ట్ర సమితి,కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు, పాశం అభిమానులు పాల్గొన్నారు.



# అట్టడుగు వర్గాల ఆరాధ్యుడు రాజ్యాంగ స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

వరంగల్, అక్షిత బ్యూరో:

మానవ సమాజమున్నంతవరకు మానవీయ విలువలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు ఎంతో చిరస్మరణీయమైనవని సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ధర్మారెడ్డి తెలిపారు. వారి 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం దేశాయిపేటలోని కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాతగా దేశానికి అందించిన సేవలు నిమ్న వర్గాలకు కొత్త దారి చూపాయన్నారు. భారత సమాజంలో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలకు ఎంతటి ప్రాధాన్యం ఉన్నదో రాజ్యాంగానికి అంతే ప్రాధాన్యం ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమన్వయకుడు ఎస్ అనిల్ కుమార్, అధ్యాపకులు కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, గెస్ట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# వక్ఫ్ చట్టంలో వక్రబుద్ధులు

## సంపాదకీయం...

**కొత్త వక్ఫ్ చట్టంపై దేశవ్యాప్తంగా నిరసన ఎదుర్కొంటున్న నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ దాన్ని ముస్లింల ప్రయోజనాల కోసమే తీసుకువచ్చినట్టు, వ్యతిరేకించే వాళ్ళు కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నట్టు దుష్ప్రచారం ప్రారంభించింది. ఇందుకోసం ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే5 వరకు దేశవ్యాప్తంగా విస్తృతమైన ప్రచారం సాగించాలని కూడా నిర్ణయించుకుంది. మీడియాలో దీనిపై విస్తారమైన కథనాలు ఇప్పటికే వదులుతున్నారు. బిజెపి ముఖ్యమంత్రులైన దేవేంద్ర ఫడ్నవిస్ వంటి వారు బిల్లు చట్టం కాకముందే మహారాష్ట్రలో ఇన్ని వేల ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు దిగారు.**




నిజంగా ఈ చట్టంలో ఏముంది? లాభమా నష్టమా? నిజంగా రాజకీయ విమర్శ ఉద్యమం అవసరమా? లాంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన కేసులను అత్యవసర ప్రాతిపదికన తీసుకోవాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు ఆమోదించలేదు. వక్ఫ్ చట్టంపై పిటిషన్లతో పాటు మత మార్పిడుల చట్టాలకు అనుకూలంగా వ్యతిరేకంగా కూడా కేసులలో ఏప్రిల్ 16న విచారణ ప్రారంభిస్తున్నది. ఒక విధంగా ఆ రోజుతో ఈ అంశంపై న్యాయ పోరాటాలు కూడా ప్రారంభమవుతా యన్నమాట. తాము ఈ చట్టాన్ని అమలు జరుపబోమని జార?ండ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు ప్రకటించారు. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వక్ఫ్ బోర్డులో ముస్లిమే తరులను నియమించాలనే నిబంధనను ప్రస్తుతానికి పక్కన పెట్టాలని సూచించినట్టు లీకులు ఇస్తున్నారు. ఒక ఎకరం నుంచి 200 ఎకరాల వరకు వక్ఫ్ ఆస్తుల్ని లీజుకు ఇస్తామని, ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలను ఆహ్వానిస్తూ పత్రికల్లో వ్యాపార ప్రకటనలు జారీ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లో అయితే ఇప్పుడున్న అధ్యక్షురాలు బిజెపి నియమించబడిన వ్యక్తిగా బలపరుస్తుంటే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కనుక వక్ఫ్ చట్టం వక్రీకరణలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో ఇప్పుడే తెలిసిపోతున్నది.

### అసత్య ప్రచారాలు

1954 వక్ఫ్ చట్టాన్ని 1995లో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు అనుగుణంగా సవరిం చిందని, 2013లో వాటిని మరింత అనుకూలంగా మార్చిందని బిజెపి ఆరోపణ. మైనారిటీల స్థితిగతులను అధ్యయనం చేసి తగు సిఫారసులు చేసేందుకై నియమించబడిన జస్టిస్ సచార్ కమిటీ వక్ఫ్ ఆస్తుల మీద ఇచ్చిన సూచనల స్ఫూర్తిని కాపాడేందుకే తాము 2024 శాసనం తీసుకొచ్చామని కేంద్ర నేతలు చెప్పుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పి.ఐ.బి) తయారు చేసిన సమాచారంలో కూడా గత బిల్లు ముస్లింలకు అనుకూలంగా ఉందని ఆరోపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. భిన్న మతాలతో కూడిన ఈ విశాల దేశంలో మైనారిటీలు అంటే అల్ప సంఖ్యాక వర్గాలు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కలిగి ఉన్నారు. అది ప్రజాస్వామ్య లక్షణం కూడా. మరి వారి మత వ్యవహారాలకు సంబంధించిన చట్టాలు వారికి అనుకూలంగా కాక వ్యతిరేకంగా ఉండటం ఎలా సాధ్యం? ఏ విధంగా న్యాయం? కేంద్రం చేస్తున్న ఈ ఆరోపణలోనే వారి అసలు వ్యూహం అర్థమవుతుంది. బిజెపి దీనిపై హడావుడి పడిందంటే లోక్‌సభ తర్వాత రాజ్య సభలో అర్ధరాత్రి రెండున్నర గంటలకు తీవ్ర వాదోపవాదాల మధ్య ఆమోదింప చేసుకున్నారు. ఆ వెంటనే రాష్ట్రపతి గజట్ కూడా జారీ చేయడంతో 8వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. చెప్పాలంటే చాలామంది విద్యాధికులకు కూడా ఇప్పటికీ ఈ వ్యవహారం గురించి పూర్తి స్పష్టత రాలేదు. దానికి చాలా సమయం పట్టవచ్చు. కానీ ఆలోగానే వివాదాలు మాత్రం పెరిగిపోవటం, రగిలించడం అనివార్యంగా కనిపిస్తున్నది. ఈ చట్టంలో వ్యూహం, ఉద్దేశం కూడా అది. బుజ్జగింపు రాజకీయాల కోసమే వక్ఫ్ చట్టంపై వివాదం సృష్టిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. దీని మీద జరిగిన చర్చ చారిత్రాత్మకమైనది అన్నారు. నిజంగానే లౌకికతత్వం, మత సామరస్య సంబంధాల పరిరక్షణపై ఈ చట్టం తీవ్ర ప్రభావమే చూపిస్తుంది.

### అన్ని తిరకాసులూ రివర్స్‌లే!

వక్ఫ్ చట్టం కింద నాలుగు రకాలుగా ఆస్తులు ఏర్పడతాయి. ఒకటి–ఆస్తులను దేవుడికి (అల్లాకు) అప్పగిస్తున్నట్లుగా దాన పత్రాలు, దస్తావేజులు తయారు చేయించడం. రెండు–దాతలు నోటి మాటతో ఏదైనా సందర్భంలో ప్రకటించటం. మూడు–వాడుకలో ఆ స్థలం లేదా ఆస్తి దేవుడి సంబంధమైన మత క్రతువులకు వినియోగంలో ఉండటం. నాలుగు–ప్రభుత్వం వక్ఫ్‌కు ఏదైనా భూమిని ఇవ్వటం. ఇప్పుడు ఈ చట్టం ప్రకారం వాడుకలో వక్ఫ్ అనే అంశం చెల్లదు. దస్తావేజులు తప్పనిసరిగా ఉండాలనేట్టయితే వందల ఏళ్ళ క్రమంలో అనేక వక్ఫ్ ఆస్తులకు దస్తావేజులు లేవు. రాజులతో సహా నోటి మాటతో ఇచ్చినవి అనేకం. ఆ విధంగానే తరాల పర్యంతం వాడుకలో ఉంటున్నాయి. ఇప్పుడు వాటిని వివాదాస్పదం చేయటం చాలా సులభం. బాబ్రీ మసీదు రామ జన్మభూమి వివాదం నుంచి చార్మినార్ భాగ్యలక్ష్మి వరకు మనం చూస్తున్నది అదే. అసలు 'వక్ఫ్ చట్టం' అన్నదాన్ని కాస్త 'ఉమ్మడి నిర్వహణ సాధికారత సమర్థత అభివద్ధి చట్టం' అని మార్చారు. దేవాదాయ ధర్మాదాయ చట్టం కింద ఆలయ భూములు వంటివి చూస్తున్నారు కానీ ఈ రకమైన పరిభాష ఎక్కడా లేదు. వినియోగదారుడు లేదా ధార్మిక సంస్థ దాన్ని వక్ఫ్‌కు అప్పగించినట్లు ప్రకటించవచ్చునని ప్రస్తుత చట్టం చెబుతున్నది. 1. ఇప్పుడు చేసిన మార్పుల ప్రకారం ఐదు సంవత్సరాలుగా ముస్లింలుగా ఉండి ఆ విశ్వాసాలు పాటిస్తున్న వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ప్రకటన లేదా దానం ఇతర మతాలవారు చేస్తే చెల్లదని చెప్పడం ద్వారా భిన్న మతాల వారికి అవకాశం లేకుండా పోతున్నది. 2. ప్రభుత్వ ఆస్తులు వక్ఫ్‌గా స్థిరపడి ఉంటే గతంలో వాటిని అలాగే పరిగణిస్తున్నారు. కొత్త చట్టంలో వక్ఫ్ ఆస్తులుగా వాడుకలో ఉన్నవి అలా కొనసాగవు. దీనిపై వచ్చే విభాగాలను కలెక్టర్ ప్రభుత్వం ముందు ఉంచి పరిష్కరిస్తారు. 3. ఏది వక్ఫ్, ఏది కాదు అన్నది నిర్ణయించే అధికారం గతంలో బోర్డుకు ఉండేది. ఇప్పుడు ఆ నిబంధనను తొలగించి పూర్తిగా ప్రభుత్వాలకు అప్పగిస్తున్నారు. 4. ఈ ఆస్తులపై సర్వే గతంలో కమిషనర్లు, అదనపు కమిషనర్లు నిర్వహించేవారు. ఇప్పుడు రెవెన్యూ చట్టాల ప్రకారం వాటి నిర్వహించే అధికారం కలెక్టర్లకు అప్పగించారు. 5. గత చట్టంలో ఇద్దరు మహిళలతో సహా ముస్లింలు మాత్రమే ఈ కమిటీ బోర్డుల్లో సభ్యులుగా నియమితులయ్యే అవకాశం ఉండేది. ఇప్పుడు ఇద్దరు ఎంపీలు, మాజీ న్యాయమూర్తులు, ప్రముఖ వ్యక్తులు ముస్లింలు కాకపోయినా ఇందులో సభ్యులు కావచ్చు. ముస్లిం సంస్థల ప్రతినిధులు, ఇస్లామిక్ చట్టాలు పండితులు మాత్రమే ఆ మతానికి చెందిన వారై ఉండాలి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే బాజన్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఈరోజు కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి పరిపాలన లో ముస్లిం మైనార్టీలపై కులం పేరుతో మతం పేరుతో అనేక దాడులు నిర్వహిస్తున్నారని కొత్త చట్టాలను తీసుకువచ్చి ముస్లిం ఆస్తులను ముస్లిం మైనార్టీలకు దక్కకుండా కుట్రలు చేస్తున్నారని వారన్నారు ఈరోజు అలాంటి చట్టాలను వ్యతిరేకిస్తూ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీల కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.కె భాజాన్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఎస్ దాబి మాజీ వార్డు కౌన్సిలర్ ఎస్.కె షఫీ అలీ భాయ్ నజీర్ పాషా ఎస్కే నాగుల్ ఎస్కే ఖలీల్ ఫిరోజ్ ఎస్.కె బషీర్ ఎస్ కే జానీ ఎస్.కె హమ్మద్ ఎస్ కే రఫీ ఎస్కే మస్తాన్ ఎస్కే జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన తెలంగాణ ఉద్యమ కారుల చైతన్య యాత్ర

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యం లో ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త "తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర" జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 13 న ఉమ్మడి ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్దకు ఈ చైతన్య యాత్ర చేరింది. తెలంగాణ ఉద్యమకారుల అమరవీరుల స్థూపం వద్ద పూలు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించినారు. అంతకు ముందు మహిళ ఉద్యమ కారులు పెద్దఎత్తున బతుకమ్మ లతో స్వాగతం పలికారు. ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల




రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కేవి కృష్ణారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు డిమాండ్ చేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పెద్దఎత్తున సికింద్రాబాద్ లో సీతాఫాల్మండి ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు పగడాల నరేందర్ పెళ్ళూరి విజయ్ కుమార్ బచ్చల పద్మా చారి జడల వెంకటేశ్వరావు రవిచంద్ర చౌహాన్ లింగం బోయిన సతీశ్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్ వద్దెబోయిన వరలక్ష్మి రాచబోయిన ఉమాయాదవ్ షేక్ అబ్బాస్ ఎస్డి బురాన్ ఆసిఫ్ బాలిన భాస్కరరెడ్డి గొట్టెపర్తి శ్రీనివాస్ గాలి రాము గౌడ్ యాకుబ్ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి అడపా ప్రవీణ్ కుమార్ వెంకటప్పయ్య సజ్జ రామకృష్ణ కొరివి ధనలక్ష్మి, మేరీ విక్టోరియా కామని అనంతలక్ష్మి స్వరూప సభ్యులు పాల్గొన్నారు.

## రాఘవపురం రహదారి పై ప్రమాదం ముగ్గురి మృతి,ఇద్దరి పరిస్థితి విషమం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటు చేసుకోంది. స్టేషన్ ఘన్ పురం మండలం రాఘవపురం గ్రామ సమీపంలో కారు లారీ ఢీ కొంది. ఈ ప్రమాదలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమం గా ఉన్నదని స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కారు హన్మకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందనీ. ప్రమాదానికి సబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందనీ పోలీసులు తెలిపారు.



## చరిత్రలో నిలిచిపోయేలా బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఈనెల 27న వరంగల్లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యపేట నియోజకవర్గ ముఖ్య నేతలకు మాజీమంత్రిస్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిదిశనిర్దేశం చరిత్రలో నిలిచిపోయేలా బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ. కేటీఆర్ పిలుపుతో స్వచ్ఛందంగా తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు. కెసిఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందిన ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ పాలన. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్అభాసుపాలయింది. అన్ని రంగాల ప్రజల్లో ఆ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తికాలేదు. ఆసరా పింఛన్లు పెంచలేదు.. ఉన్నపించన్లు సమయానికి ఇస్తలేరు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి. మాయమాటలకు మోసపోయిన ప్రజలు గోసపడుతున్నారుఅన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయి. నీళ్ల లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతోకొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతల అరిగోసలు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుంది. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో..కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ దే. ఆయన నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నాం. అటువంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చ ని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నరు. ఇంకా ఈ కాంగ్రెస్ పాలనలో మూడున్నర ఏండ్లు ఎట్లా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్థకంగా ఉన్నరు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నరు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం ప్రజలంతాఆత్రుతగాఎదురుచూస్తున్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలి అని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరావు గోపగాని వెంకట నారాయణ గౌడ్, నిమ్మలశ్రీనివాస్ గౌడ్ పేరు మల్ల అన్నపూర్ణ నెమ్మది బిక్షం జీడి బిక్షం



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## అంబేద్కర్ కు ఘన నివాళులు

**మిర్యాలగూడ ఏప్రిల్ 14 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం, పట్టణంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, కృష్ణయ్య ఎస్కె అబ్బాస్, ఉమెర్ బేగం, డిఎస్ఓ లస్కర్, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, హిమబిందు, జెఎలు ఎస్కే.మౌలానా, తహసిన్, శ్రావణి, ఆర్ఎ అమీరుద్దిన్, అంజి , వినోద్, పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, క్వాలిటీ కంట్రోల్ డిఇఇ లింగయ్య, ఎస్.ఎ.పాషా, టైపిస్ట్ ఫిరోజ్, చారి, క్రాంతిలు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్, ఆర్ఐ రామక్రిష్ణ, సత్యనారాయణలు, మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెచ్ఎ ఎండీ.జాఫర్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసిడిఎస్ అర్బన్, దామరచర్ల ప్రాజెక్టు కార్యాలయాల్లో పీఓలు ఆర్.మమత, ఎన్.చంద్రకళ తదితరులు నివాళులర్పించారు.





# రెండోసారి అతడి తప్పేమీ లేదు..

## రిఫరీపై మండిపడిన గవాస్కర్

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ ప్రతి సీజన్‌లో కొందరు ఆటగాళ్లు తమ మెరుపు బ్యాటింగ్‌తో హైలెట్ అవుతారు. మరికొందరేమో సంచలన బౌలింగ్‌తో వార్తల్లో నిలుస్తుంటారు. అయితే.. 18వ సీజన్‌లో మాత్రం దిగ్వేశ్ రథీ 'నోట్‌బుక్ సెలబ్రేషన్'తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. ప్రతి మ్యాచ్‌లో వికెట్ తీసున్న ఈ కుర్రాడు.. ఆపై తనదైన స్టయిల్లో సంబురాలు చేసుకుంటున్నాడు. కానీ, రిఫరీల ఆగ్రహానికి గురవుతూ భారీగా మ్యాచ్ ఫీజు కోల్పోతున్నాడు. అయితే.. రెండోసారి రథీకి జరిమానా విధించడం సహేతుకం కాదని రిఫరీపై సునీల్ గవాస్కర్ మండిపడ్డాడు.'పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య వికెట్ తీసిన రథీ.. అతడికి దగ్గరకు పరుగెత్తుతూ వెళ్లి నోట్‌బుక్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. అలా చేసినందుకు జరిమానా విధించడం సరైనదే. కానీ, రెండోసారి అతడు ముంబై ఇండియన్స్ బ్యాటర్ నమన్ ధీర్‌కు దూరంగానే ఉండి నోట్‌బుక్ సెలబ్రేట్ చేసుకున్నా.. ఫైన్ మాత్రం తప్పించుకోలేకపోయాడు. కానీ, రెండోసారి రథీ తప్పేమీ లేదు. అయినా సరే జరిమానా వేయడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది.





## బాలరాముడి సన్నిధిలో సీఎస్కే ఆటగాళ్లు..

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 18వ సీజన్‌లో వరుస పరాజయాలతో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ కీలక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. నాలుగో స్థానంలో కొనసాగుతున్న లక్నో సూపర్ జెయింట్స్( తో సోమవారం సీఎస్కే తలపడనుంది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ చేరుకున్న చెన్నై ఆటగాళ్లు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. తొలుత అయోధ్యలోని శ్రీ హనుమాన్ గర్హీ దేవాలయంలో పూజలు చేసిన క్రికెటర్లు అనంతరం రామమందిరాన్ని సందర్శించారు. బాల రాముడిని దర్శనం చేసుకొని.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు చెన్నై ఆటగాళ్లకు పూల దండలు వేసి ఆహ్వానం పలికారు. రాముడిని చూసి తరించిన వాళ్లలో ఆ జట్టు సీఈఓ కాశీ విశ్వనాథన్, మాజీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్( , శ్రేయాస్ గోపాల్, అన్షుల్ కంభోజ్.. తదితరులు ఉన్నారు. ఇదివరకు ముంబై ఇండియన్స్ ప్లేయర్లు సైతం బాల రాముడిని దర్శించుకున్న విషయం తెలిసిందే.





# మార్కెట్లను వెంటాడుతున్న ట్రేడ్ వార్ భయాలు..

## అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం!

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లపై గత వారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావం కనిపించింది. అయితే ఆఖరి నిమిషంలో అనూహ్యంగా టారిఫ్‌ల అమలును 90 రోజులపాటు వాయిదా వేయడం నష్టాల తీవ్రతను బాగానే తగ్గించిందని చెప్పాలి. శుక్రవారం లాభాలు మునుపటి రోజుల్లో వాటిల్లిన నష్టాలను పెద్ద ఎత్తునే పూడ్చేశాయి మరి. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 207.43 పాయింట్లు పడిపోయి 75,157.26 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 75.90 పాయింట్లు తగ్గి 22,828.55 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ట్రేడ్ వార్ భయాలు మార్కెట్లను వెంటాడే అవకాశాలే ఉన్నాయని చెప్తున్నారు.కారణం.. అమెరికా-చైనా మధ్య టారిఫ్ వార్ తారా స్థాయికి చేరుకోవడమే. ఫలితంగా అమ్మకాల ఒత్తిడికి వీలుందనే అంటున్నారు. ఇక ఈ వారం ట్రేడింగ్ 3 రోజులే జరుగనున్నది. అంబేద్కర్ జయంతి, గుడ్ ఫ్రైడేలతో సోమ, శుక్రవారాలు మార్కెట్లకు సెలవు. దీంతో మంగళ, బుధ, గురువారాల్లోనే మార్కెట్లుంటాయి. కాగా, ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు దేశీయ మార్కెట్లను ప్రభావితం చేస్తాయి.

కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,200 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,300–23,500 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..:

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## బెల్జియంలో మెహుల్ చోక్సీ అరెస్ట్.. భారత్‌కు రప్పిస్తారా..?

**అక్షిత ప్రతినిధి :**

పంజాబ్ నేషనల్ బ్యాంకు రుణ మోసం కేసులో పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టు అయ్యారు. ఆయనని భారత్‌కు రప్పించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు గతకొంతకాలంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే సీబీఐ విజ్ఞప్తి మేరకు ఆయనను శనివారం అరెస్టు చేసినట్లు పలు మీడియా నివేదికలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన బెల్జియం జైలులో ఉన్నట్లు సమాచారం. ముంబయి కోర్టు జారీ చేసిన రెండు అరెస్టు వారెంట్ల ఆధారంగా అరెస్టు చేసినట్లు సమాచారం. 2018 మే 23న తొలిసారి.. 2021 జూన్ 15న రెండోసారి వారెంట్లు జారీ అయ్యాయి.అయితే, మెహుల్ చోక్సీ ఆరోగ్యం సరిగా లేదని.. దాంతో ఆయనను ఎక్కువ రోజులు జైలులో ఉండే అవకాశం లేదని.. కోర్టు బెయిల్ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.13,500కోట్ల రుణ మోసం కేసులో మెహుల్ చోక్సీ సైతం నిందితుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన భార్య ప్రీతి చోక్సీతో కలిసి బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో నివాసం ఉంటున్నారు. ఆయనకు ఆంటిగ్వా-బార్బుడా పౌరసత్వం సైతం ఉంది.వైద్య చికిత్సల కోసం ఆంటిగ్వా-బార్బుడా పౌరసత్వం తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన మేనల్లుడు నీరవ్ మోదీ సైతం ఈ కేసులో నిందితుడు. ఆయన లండన్‌లో ఉండగా.. భారత్‌కు రప్పించే ప్రక్రియ కొనసాగుతున్నది. దేశంలోనే రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన కుంభకోణం వెలుగులోకి రావడానికి కొన్ని వారాల ముందు జనవరి 2018లో భారత్ నుంచి పారిపోయారు. అయితే, మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీని భారత్‌కు రప్పించేందుకు సీబీఐతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

# బారాస ఆధ్వర్యంలో భీంరావ్ 134వ జయంతి



**అక్షిత ప్రతినిధి ఆర్మూర్:**

ఆర్మూర్, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,134వ జయంతి ఉత్సవాలను నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, ఆదేశాల మేరకు ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, మాజీ జెడ్పిటిసి సంతోష్, మాజీ కౌన్సిలర్ చక్రు,మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్,సీనియర్ నాయకులు పోలా సుధాకర్, అగ్గు క్రాంతి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఆరాధ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

వీరపట్నం భారతీయ జనతా పార్టీ మండల్ శాఖ ఆధ్వర్యంలో నాగన్‌పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దొంద విష్ణు వర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి దొండ రమణ రెడ్డి , రమేష్ చారీ , మేకల సత్యనారాయణ , విఠల్ రెడ్డి , బాల శివుడు , దోర్నాల నర్సింహా , పోలేమోని మహేష్ , శ్రీనివాస్ చారీ,కాటం రాజు,రమేష్, కిషోర్,బూత్ అధ్యక్షులు కర్రే బాలరాజ్, మహేష్ గౌడ్, అర్జున్ లింగం, బిజెపి పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న కోదాడ సీఐ రజిత రెడ్డి


**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోదాడ రూరల్ సిఐ రజితారెడ్డి పాల్గొనడం జరిగింది. ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలలో విద్యా ,ఉద్యోగ విషయాలలో వెనుకబడిన కులాలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగంలో కొన్ని అంశాలను పొందుపరచడం వల్ల నేటికీ అవి అమలు చేయడం జరుగుతుందని దీని అంతటికి కారణం బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమం అనంతరం ఆమె వృద్ధులకు పండ్లు, బట్టలు పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో చింతలపాలెం ఇన్చార్జి ఎస్ఐ పరమేష్, ఎంపీడీవో నాగేళ్ల భూపాల్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఉస్తెల సృజన, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాతంగి కోటయ్య, చింతిరాల బాలచంద్రుడు, కాంగ్రెస్ నాయకులు కాకునూరి అనిమిరెడ్డి, షేక్.మతిన్, యోగానందరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాటి వెంకటరెడ్డి, షేక్.మక్బుల్ పాషా, షేక్.సాయిబిల్లి, షేక్.జియాలుద్దీన్, చింతలపాలెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల సురేందర్, మాదిగ సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, పత్తిమిల్లు రామిరెడ్డి, చిలక యేసు, చిలక నాగేశ్వరరావు, షేక్.మైబెల్లి, చంద్రయ్య, చింతిరాల రాజు, సోమయ్య, రుద్రపంగు రమేష్, రామారావు, పిచ్చయ్య, పత్రికా విలేకరులు, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం

దేవరకొండ /అక్షిత ప్రతినిధి :




దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త భారత దేశ మొట్టమొదటి ఆర్థిక శాఖ మంత్రి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిపిఎం దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబే వాడ అనే గ్రామంలో రాంజీ సెక్ పాల్ బీమా భాయ్ దంపతులకు14వ సంతానంగా 1891 ఏప్రిల్ 14.న జన్మించాడు అంబేద్కర్ బాబా సాహెబ్ అని కూడా పిలుస్తుండేవారు బాబా సాహెబ్ అంబేద్కర్ చిన్ననాటి నుండే అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు అంబేద్కర్ మొహర్ కులానికి చెందిన వాడని అప్పట్లో పాఠశాల గది బయటే కూర్చోబెట్టేవారని తాను ఒకవేళ నీరు తాగాలన్న అక్కడ పని చేసే గుమస్తా కొంత ఎత్తులో ఉండి అతని చేతిలో నీరు పోసేవారని ఆ రోజుల్లో అంటరానితనం అంత దారుణంగా ఉండేదని అలాంటి అంటరానితనం తనలాగా ఎవరు ఎదురుకోకూడదని చిన్ననాటి నుండే తనను తాను రక్షించుకోవడమే కాకుండా అంటరానితనాన్ని పోగొట్టాలనే దృఢ సంకల్పం ఎంతో ఉండేదని అన్నారు అందరూ సమానంగా జీవించడానికి ఆనందంగా ఆరోగ్యవంతంగా నివసించే వాతావరణన్ని ఏర్పరిచారని అందుకే అంబేద్కర్ను ఇప్పటికీ భారత రాజ్యాంగ నిర్మాత జాతిపితగా కీర్తిస్తూ ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిజిలి లింగయ్య,మలిగిరెడ్డి పర్వత రెడ్డి, పి జ్యోతి,ఎండి రహీం,బుడిగ వెంకటేష,నల్ల శీను.మైనం నరసింహ,ఎండి నీళు ఁషేక్ ఇక్బాల్ వలి,అంకురి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి







## బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ఏప్రిల్ 14 అక్షిత ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కే.శంకర్ నాయక్ లు సోమవారం పాల్గొని నివాళులర్పించారు. మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో వారి జయంతి వేడుకల్లో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరన్నారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంటరానితనంపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయి ఒదన్నారు. జీవన శైలిలో మార్పులు రావాలి భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే ఆయుధమని బోధించిన మహనీయులన్నారు. అంబేద్కర్ కేవలం ఒక జాతి, ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదు భారత జాతి సంపద, వారు దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి ప్రతీ ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎంజెఎఫ్,ఆర్ టిసి కార్మికుల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ**



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు చేశారని వారి సేవలు వెలకట్టలేనివని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎంజెఎఫ్,ఆర్ టి సి కార్మికుల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆనంద్ బాగ్,చింతల్ బస్తిలోని అంబేద్కర్ విగ్రహానికి, వినాయక్ నగర్ అరుణ్ జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి వేడుకలలో,నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి వేడుకలలో మాదిగ జర్నలిస్టు ఫోరం, వికలాంగుల హక్కుల పోరాట సమితి,మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్, ఎమ్మార్పీఎస్ తదితర పార్టీల నాయకులతో కలిసి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా దేశానికి ఎనలేని సేవలు చేశారని కార్మికుల కోసం మహిళల కోసం చట్టాలను రూపొందించడంలో వారి పాత్ర మరువలేనిదన్నారు. వారు అందించిన రిజర్వేషన్లను(ఎస్సీ వర్గీకరణ) తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి అమల్లోకి తేవడం ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమని చెప్పారు. మహనీయుల ఆశయ సాధనలో మనమందరం భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా యువత వారి మార్గదర్శకాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు మనోహర్,రమేష్,కుమార్, నరేష్,ప్రభాకర్,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్,హైకోర్టు అడ్వకేట్ సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్,ఎంఈ ఎఫ్ నాయకులు హరికృష్ణ, రణధీర్ పలువురు ప్రజాసంఘాల నాయకులు,సామాజికవేతలు,పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల ఆశాజ్యోతి అంబేడ్కర్

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

**తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చామంతి నరేష్**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**





తిరుమలగిరి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ 134వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూభారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి మన అందరికీ పండగ రోజు అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఈ మైక్ పట్టుకుని ఇలా మాట్లాడగలుగుతున్నాం అని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు వెనుకబడిన దళిత మరియు వెనుకబడిన వర్గాలకు మంచి చేయాలనే ఆలోచనతో రాశారు అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, బర్ల సోమ నరసయ్య, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణు రావు, మండల కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి వెంకన్న, రామోజీ, గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, ఎల్లంల నాగరాజు, నాయిని కృష్ణ, భీమ నాయక్, భాస్కర్ నాయక్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కన్నబోయిన మల్లయ్య, చింతకాయల సుధాకర్, తిరుమణి యాదగిరి, మాజీ కౌన్సిలర్లు గిల కత్తుల ప్రియులత రామ్ గౌడ్, పత్తి పురం సరిత, కాంగ్రెస్ నాయకులు శేఖర్, లక్పతి, వెంకన్న ఐ ఎన్ టి యూ సి మండల అధ్యక్షుడు పానుగంటి గణేష్, కోపరేటివ్ డైరెక్టర్ కిష్టు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు గూడ నాగరాజు, పేరాల నరేష్, దేశ గాని నవీన్, యశ్వంత్, సంతోష్, మండల ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు బోడ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు**

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**



తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబెద్కర్ గారి 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా మన భారత రాజ్యాంగం నిలిచిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సమ సమాజం కోసం అందరికీ సమాన హక్కులు అవకాశాలు కల్పించడం కోసం డాక్టర్ అంబేద్కర్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ పి ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమన్న మాదిగ, తిరుమలగిరి మాజీ సర్పంచ్ కందుకూరి సోమయ్య, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడెం లింగయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కందుకూరి శీను, ఎమ్మార్పీఎస్ ఉద్యోగ నాయకురాలు కందుకూరి మంగమ్మ, రాము గౌడ్, జేఏసీ నాయకులు రెహమాన్ అలీ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశ్, మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కందుకూరి సోమయ్య, కందుకూరి శ్రీనివాస్, తిరుమలేష్ కందుకూరి సోమేశ్, కందుకూరి హరీష్, బిజెపి నాయకులు కడియం సోమన్న, శ్రీనివాసరెడ్డి, మేడ బోయిన యాదగిరి, కొండ సోమయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకన్న, యువజన సంఘం నాయకులు కందుకూరి కుమార్, కందుకూరి సంతోష్, గద్దల అనుదీప్, బోడ వెంకన్న, బోనగిరి యశ్వంత్, బోడ సాయి, గోపాల్ దాస్, సోమేశ్, బిసి సంఘం నాయకులు మాల మహానాడు నాయకులు లయన్స్ క్లబ్ నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు సన్మానం

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**



భారతరాజ్యాంగ సృష్టికర్త అణగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలలో పాల్గొనేందుకు మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి మొదటిసారి వచ్చిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్, తాజా మాజీ ఎంపిపి కో అప్షన్ మెంబర్ షేక్ మౌలాలి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయసాధనలోఅణ గారిన అట్టడుగు వర్గాల ప్రజలఅభివృద్ధి సంక్షేమం కోసం తన కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాసు సతీష్ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామరాజు, జిల్లా అధ్యక్షుడు బొప్పని నాగేష్, సుధాకర్, బొజ్జ శ్రీను, భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వల్లపుదాసు ప్రణవ్, ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు అశోక్, సహాయకార్యదర్శి వల్లపుదాసు శ్రీకాంత్, కార్యదర్శి వల్లపుదాసు వేణు, ప్రతాప్, సురేందర్, సతీష్, మస్జీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ రహీం, ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం వాసికి అంబేద్కర్ జాతీయ సేవ రత్న పురస్కారం

నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం పొందారు. ఈ సందర్బంగా గోపయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను గత రెండు సంవత్సరాలనుండి స్వచ్చందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# సుప్రభాత సేవలో స్వామి వారిని దర్శించుకున్న అన్నా లెజినోవా

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున సుప్రభాత సేవలో పాల్గొన్నారు. కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయటపడటంతో ఆమె శ్రీ వారికి మొక్కులు చెల్లించుకున్నట్టు తెలుస్తుంది. టీటీడీ అధికారులు ఆమెకు వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లో స్వాగతం పలికారు.. దర్శనం అనంతరం అధికారులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న అన్నా లెజినోవా క్షేత్ర సంప్రదాయం ప్రకారం ఆమె మొదట శ్రీభూవరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు.



# ఆ విషయంలో ఎన్టీఆర్‌కి రుణపడి ఉంటా

దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'వార్ 2'. హృతిక్‌రోషన్‌తో టాలీవుడ్ అగ్రహీరో ఎన్టీఆర్ చేతులు కలపడంతో సినిమాపై అంచనాలు అంబరాన్ని తాకాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. కియారా అడ్వాణీ కథానాయిక. అగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లో కూడా సినిమాను విడుదల చేస్తారట. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. గతంలో సల్మాన్, హృతిక్, షారుఖ్‌లు రా ఏజెంట్లుగా నటించి మెప్పించారు. వారి పాత్రలకు పూర్తి భిన్నంగా ఎన్టీఆర్ పాత్రను డిజైన్ చేశారట అయాన్ ముఖర్జీ. అంతేకాక హృతిక్‌తో ఢీ అంటే ఢీ అనేలా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందట.







# అరడజను సినిమాలతో బిజీ బిజీ

80ల్లో చిరంజీవి, బాలకృష్ణ ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేసేవారు. ఇప్పుడైతే ఒక స్టార్ హీరో ఏడాదికి ఒక సినిమా విడుదల చేస్తే గొప్ప. అయితే.. తమిళ అగ్ర హీరో ధనుష్ మాత్రం 80ల నాటి హీరోల స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో అరడజను సినిమాలున్నాయి. ఈ ఏడాదిలోనే రెండు సినిమాలు విడుదల కానున్నాయి.

# ఇండియన్ స్క్రీన్ ఎరుగని కాప్ స్టోరీ?.. ప్రభాస్‌కు విలన్‌గా మమ్ముట్టి

ప్రభాస్‌తో సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' సినిమా మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందట. ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్‌పై ఈ తరహా కథ రాలేదని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. 'కాప్ స్టోరీలు ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్‌పై కొన్ని వందలు వచ్చుంటాయి. కానీ.. ఈ తరహా కాప్‌ని మాత్రం ఇండియన్ ఆడియన్ కచ్చితంగా చూసుండడు. ఇది ఒక కథకునిగా చెబుతున్న మాట.' అని సందీప్‌రెడ్డి వంగా తెలిపారు. ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్ని శరవేగంగా పూర్తి చేస్తున్నారు సందీప్‌రెడ్డి వంగా. ఓ వైపు ఇప్ప టికే హర్షవర్దన్ రామేశ్వర్‌తో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశారు. స్క్రిప్ట్ వర్క్ ఇప్ప టికే పూర్తయింది. ప్రస్తుతం నటీనటుల వేటలో ఉన్నారు సందీప్‌రెడి. ఇందులో కొరి యన్, అమెరికన్ యాక్టర్స్ కూడా నటించనున్నట్టు తెలుస్తున్నది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారట. ఆయన పాత్ర నెక్స్ లెవల్లో ఉంటుందని సమాచారం. ఈ ఏడాది ద్వితీయార్థంలో షూటింగ్ మొదలు కానుంది. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



# అప్పుడు ప్రౌడ్‌గా ఫీలయ్యేదాన్ని..

## ఇప్పుడు బేషరతుగా క్షమాపణ చెబుతున్నా: సమంత

తనకు తాను ప్రేమించుకోవడం.. ఆరోగ్యం.. మానసిక ప్రశాంతత.. ప్రస్తుతం సమంత ప్రాధాన్యత వీటికే. నచ్చినట్టు బతుకుతున్నారు. నచ్చిన సినిమాలు చేస్తున్నారు. మహిళాసాధికారత, వ్యక్తిగత సంరక్షణ తదితర అంశాలపై ఇన్‌స్టా ద్వారా సందేశాలిస్తున్నారు. దాన్ని ఆమె బాధ్యతగా భావిస్తారు కూడా. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తనలో వచ్చిన మార్పును వివరించారు. 'నేను ఇండస్ట్రీకొచ్చి దాదాపు 20ఏండ్లు అవుతోంది. అప్పట్లో ఎన్ని సినిమాలు చేశాం.. ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నాం.. ఎన్ని మల్టీ నేషనల్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించాం.. అనేవే స్టార్‌డమ్‌కు కొలమానాలు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



డాక్టర్ బాబాసాహెబ్ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ అంగడి బజార్ లోని అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ సిపిఐ బిజెపి సిపిఎం టిడిపి ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, తదితర సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపినారు.

**ఫోటోగ్రాఫర్ల అసోసియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి**

చేర్యాల మండల ఫోటో గ్రాఫర్ల అసోసియన్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ తో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల మండల యూనియన్ అధ్యక్షులు గుడాల రాజు, కార్యదర్శి ఇప్ప కాయల పవన్, సభ్యులు కూరపాటి మధు, శ్రీను, రాజు, రాజేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షకుడు అంబేద్కర్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కె. ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి,భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం అధ్యాపకులు రనబోతు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ.... అంటరానితనం, కుల వివక్ష పై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూసమాజంలో కులాల కుళ్ళును, మతాల మౌఢ్యాన్ని, బడుగుల బాధలు, గుండెలవిసిన జీవితాలను చూసి అందరిలో వెలుగులను, సిరిసంపదలను, చదువును అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, అనగారిన కులం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడని, భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా అందరికీ సమన్యాయం అందించారని, నిమ్న జాతులకు అండగా నిలిచి, కార్మికులలో చైతన్యాన్ని నింపి అందరివాడయ్యాడు అని, ఆయన చూపించిన మార్గంలో కులాలకు అతీతంగా, మతాల కతీతంగా అందరూ పయనించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జి. యాదగిరి,బి.సైదిరెడ్డి,జి.సైదులు,జి. ఎల్.యన్.రెడ్డి, పి.సైదులు, టి.రాజు, ఎల్.సురేష్,%ాఖ%. హఫీజ్ మొదలగువారు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాల సాధన దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని ఈ సందర్బంగా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణ,కుల గణన,బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి అంశాలే ఇందుకు ఉదాహరణలుగా పేర్కొన్నారు.అంబేద్కర్ కోరుకున్న సమానత్వం,సామాజిక న్యాయ సాధనలో మరో కీలక ముందడుగు పడిందన్నారు.ఆ మహనీయుని జయంతి నాడే,దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కల సంపూర్ణంగా నెరవేరుతుండడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నాడు తెలంగాణ రాష్ట్ర కల నెరవేరిందని,సాధించుకున్న తెలంగాణలో ఈరోజు వర్గీకరణ ఆకాంక్ష సాకారమైందన్నారు. పేదింటిలో పుట్టి స్వయం కృషితో ఎదిగి, జీవితాంతం బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని, కార్యక్రమంలో ఆర్డీఓ రమణా రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వడ్త్య దేవేందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, కరుణ శ్రీ,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య ,పాప నాయక్,మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, ఇలియాస్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,నాయకులు ఎకుల రాజా రావు,కంబాల పల్లి వెంకటయ్య, దాసరి చెన్నయ్య, చిత్రం వినోద్, అంకురి సుగుణయ్య, పొట్ట సుగుణయ్య, ప్రదీప్,అంకురి శివ,శ్రీను,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మాజీ సర్పంచులు, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మేళ్లచేర్వు మండలం రేవూరు గ్రామం ఎస్సీ కాలనీలో కోలాటాలతో,డబ్బు చప్పులతో అంగరంగ వైభవంగా విగ్రహ ఆవిష్కరణ డెక్కం రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహ దాత యరకలపూడి జానకి రామయ్య,నాగేంద్రమ్మ జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు మాజీ ఉపసర్పంచ్ యరకలపూడి చిన్నగిరి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేళ్లచేర్వు ఎస్ఐ పరమేష్,కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు,అరమాసు శ్రీనివాసరావు,యరకలపూడి చిన్నగిరి,సాదం సత్యనారాయణ, విప్లకుంట్ల సుధాకర్ రెడ్డి, ముత్తినేని సతీష్,పాల్గొని రిబ్బన్ కట్ చేసి విగ్రహ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రచించి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరగాలంటే ఓటు హక్కు అనే ఒక ఆయుధం ప్రతి ఒక్కరి చేతులలో ఉండాలని ముందు తరాలకు దిక్సూచి చేసిన మహాను భావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వారు కొనియాడినారు.

# డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

## డంపింగ్ యార్డ్ చెత్త నిలువలతో అస్తవస్తంగా తయారయింది..

## పారిశుద్ధం పడకేసినట్టేనా.? పట్టించుకునేది ఎవరు ఆందోళనలో చెందుతున్న తండావాసులు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**





దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ 27వ వార్డ్ తండా టూ లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంతో అక్కడి వాతావరణం అంత కలుషితంగా మారిందని అక్కడి స్థానికులు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ..మున్సిపాలిటీలోని ప్రాంతాల నుండి రోజు వెలువడే చెత్తనంతా అక్కడ దంపు చేయడంతో చెత్త నిలువలు ఒక గుట్టలా మారిందని, రోడ్డు పక్కనే చెత్తాచెదారం పారాబోయడంతో అక్కడ విపరీతమైన దుర్గంధం ఏర్పడుతుందని, వర్షం పడితే చాలు అక్కడున్న చెత్త వల్ల గుంతలలో నీరు నల్లగా మారి తాము అటువైపు వెళ్లాలంటేనే ముక్కునోరు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అక్కడనుండి డంపింగ్ యార్డ్ తొలగిస్తే కానీ తాము స్వేచ్ఛగా బతకలేమని గత కొన్ని ఏళ్లుగా డంపింగ్ యార్డ్ నిర్వహణను గాలికి వదిలేసి తడి పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ సైతం నిలిచిపోయిందని తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించే చెత్త నిలవలను అక్కడే పేరుకుపోయిన చెత్త గుట్టలపైనే డంపింగ్ చేస్తూ వస్తున్నారని, దీంతో చెత్తను వేరు చేయడానికి నిర్మించిన షెడ్డు వద్దకు వెళ్లడానికి కూడా దారి లేకుండా వ్యర్థాలతో నిండిపోయిందని, ప్రతిరోజు చెత్త వాహనాల ద్వారా పారిశుద్ధ సిబ్బంది తీసుకువచ్చే చెత్తను అలాగే పోస్తూ వెళ్లడంతో దుండిగల్ తండా లోని డంపింగ్ యార్డ్ చెత్త నిల్వలతో అస్తవ్యస్తంగా తయారై దుర్గంధం వెదజలుతుందని. రెండు ఎకరాలలో ఉన్న చెత్త నిల్వలతో నిండిపోవడంతో, చివరకు రోడ్లపైనే చెత్తను పారబోసి నిప్పు ఆంటీస్తున్నారని దింతో అక్కడ నుండి వచ్చే పొగ మొత్తం తాండ లో ప్రవేశించి దానివల్ల అక్కడున్న జనాలకి శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. కావున దంపింగ్ యార్డ్ ను ఇక్కడ నివసిస్తున్న జనవాసాల నుండి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు..

# గోవులను ఎత్తుకెళ్లిన దుండగులను కఠినంగా శిక్షించాలి..

## దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రం అందజేత బిజెపి నేత..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో ఆవులు దుండగులు ఎత్తుకెళ్లారని వెంటనే దొంగలను పట్టుకొని గోవులను కాపాడాలని బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పిసరీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ పోలీస్ లకు ఫిర్యాది పత్రం అందజేశారు.మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.బౌరంపేట్ రైతులు పరిష యాదగిరి యాదవ్, శేఖర్, మహేష్,శ్రీనివాస్ నలుగురు అన్నదమ్ములు పాల వ్యాపారమే జీవనాదారంగా పశుపోషణ చేస్తున్నారని ఐతే దొంగలు మూడు ఆవులను తస్కరించడం జరిగిందని ఇది కేవలం గోవులను చంపి మాంసం కోసంమె ఆవులను దొంగిలించారని అనుమానం. ఉందని హిందూ ఆచారాలు సనాతనాన్ని దెబ్బతీసే పనిలో భాగమే ఇక్కడికి వస్తే తెలిసింది మూడు రోజుల క్రితం ఒక మహిళ పెంచుకుంటున్న రెండు ఆవులు పది రోజుల క్రితం దుండిగల్ తండాలో కొన్ని ఆవులు దొంగిలించడం జరిగిందని ఇంకా గత రెండు నెల కింద మల్లేష్ యాదవ్ గొర్రెల మంద పోలీస్ కంప్లైంట్ ఇస్తే ఇది కేవలం పశువులు మాత్రమే ఆని తేలికగా తీసుకోవడం మనుషులు దొడ్ల కావలి ఉండాలని రైతుకు చెప్పడం విడ్డూరంగా ఉందని దొంగలకు బయపడి భవిష్యత్తులో రైతులు ఉన్న పశువులు అమ్ముకుంటే ప్రజలు పాలు కూడా తీర్థంలాగా చూడాల్సిన పరిస్థితి వస్తుందని గతంలో 2001 సంవత్సరంలో కేవలం బౌరంపేట్ లో సుమారు 40 పైగా ఎడ్లు జతలు దొంగలించడం జరిగిందని దీనివలన రైతులు ఉన్న ఎడ్లను అమ్మేసుకోవడంతో వ్యవసాయం చేయడం భారంగా మారి రైతులు ఎంతో నష్ట పోవడం జరుగుతుందని కావున ప్రభుత్వం మరియు పోలీస్ లు వెంటనే ఈయొక్క దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించి రైతులకు న్యాయం చేయాలని దీనిపై వెంటనే స్పందించి ఇలాంటి దుష్కర్యలు మరోసారి జరగకుండా గోమాతలను రక్షించాలని రైతుల తరపున పోలీసులను కోరుకున్నామని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా జీఎస్ దుండిగల్ విగ్నేశ్వర్, ఆర్ నర్సింహాచారి, వై శ్రీనివాస్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ కు ఘన నివాళులు

**మిర్యాలగూడ ఏప్రిల్ 14 అక్షిత ప్రతినిధి :**




భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల వారి విగ్రహానికి, రైతుబజార్ వద్ద విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయములో వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను గుర్తుచేసి స్మరించుకున్నారు. దళిత బహుజన సబ్బండ కులాలను అన్ని రంగాల్లో అగ్రకులాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే అంబేద్కర్ ఆశయాలను గడచిన పదేండ్ల కేసీఆర్ ప్రగతి పాలన నిజం చేసి చూపించారన్నారు. రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను కెసిఆర్ నాయకత్వంలో అందించడం వెనక అంబేద్కర్ స్ఫూర్తి ఇమిడివున్నదన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా, దళితబంధు వంటి విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు కెసిఆర్ చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పదేండ్ల బీఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా కొనసాగిందన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, వారికి కృతజ్ఞతగా తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంగా నామకరణం చేసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి అంబేద్కర్ మహాశయునికి తెలంగాణ సమాజం ఘన నివాళిన ర్పించుకున్నదన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అత్యధిక సంఖ్యలో రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను కేసిఆర్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమములో అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మోహసిన్ అలీ, ఎండి.మక్దూమ్ పాషా, ఎండి.షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చౌగాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, తీరాందాసు విష్ణు, శంకర్ నాయక్, దళిత ఐక్య వేదిక వసుకుల మట్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం, పోలెపాక సురేందర్, దైద కిరణ్ కుమార్, దైద శరత్ కుమార్, దైద శ్రీకాంత్, కేసరపు శంకర్, కత్తుల అవినాష్, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి శంకర్, దైద పవన్, ధైద వెంకటేష్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, రేగుడి ప్రతాప్, దైద సైదులు, మొండికత్తి లింగయ్య, నల్లగంతుల నాగభూషణం, శిరసనగండ్ల ఈశ్వరచారి, మండలోజు సైదాచారి, నాంపల్లి యేసు, లక్ష్మారెడ్డి, పగడాల శేఖర్, మహేష్, మురళి, మహిళలు, యువకులున్నారు.

# జాతరలు తెలంగాణ సాంస్కృతికి ప్రతీకలు..

**- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి...**

**- తెలంగాణ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి...**

**అందోలు, అక్షిత ప్రతినిధి:**



గ్రామాలలో నిర్వహించే జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ బాలయ్య అన్నారుసోమవారం ఆందోల్ మండలం మాసానిపల్లి గ్రామంలో నిర్వహించిన బీరప్ప జాతర ఉత్సవాలకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ జాతరల నిర్వహణతో గ్రామలలో స్నేహపూర్వక వాతావరణం అలవడుతుందన్నారు. దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ రాష్ట్రమని, దైవ చింతనతో మానసిక ప్రశాంతత అని అన్నారు.తెలంగాణ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు నిదర్శనం అని బీరప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో యూత్ ఫర్ యాంటీకరప్షన్

## మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అవినీతి రహిత సమాజం కోసం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఎర్రమంజిల్ లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా యూత్ ఫర్ యాంటీకరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, వాటిని తూచా తప్పకుండా పాటిస్తే అందరికి సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ధనికుడు మరింత ధనికుడిగా మారితే, పేదవాడు మరింత పేదవాడిగా మారుతున్నారన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికి అందడం లేదన్నారు. ఈ వేడుకలలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, జాతీయ సభ్యులు కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాశ్, కొక్కుల ప్రశాంత్, పాశిగంటి వంశీ కృష్ణ, నాగేంద్ర, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 15 ఏప్రిల్ 2025 | పేజీలు : 8

## నేలకొండపల్లిలో రహీం టెక్ జోన్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభం



వార్త 8లో

# రాజ్యాంగ స్ఫూర్తితోనే తాను ఐఏఎస్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



వార్త 2లో



## పంట పొలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

వార్త 8లో



## బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్

వార్త 8లో

## రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది





## బడుగుల ఆశాజ్యోతి

# అంబేద్కర్

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



వార్త 8లో



## దేర్ కళాశాల చైర్మన్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

వార్త 8లో

# రాజ్యాంగ స్ఫూర్తితోనే తాను ఐఏఎస్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళు_న్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు ,ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు .ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.




# కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా చేర్యాల కోర్టు ప్రాంగణంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీర మల్లయ్య ఆద్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియన్ ఉపాధ్యక్షులు కాటం సురెందర్, ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శి పొన్నం సురేష్, కల్చరల్ సెక్రటరీ అంకని సురేందర్, సీనియర్ న్యాయవాది బూరుగు యాదగిరి గౌడ్, న్యాయ వాదులు పర్వతం రాములు, ఊట్కూరి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో ఘనంగా జయంతి వేడుకలు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. సోమవారం బస్టాండ్ సెంటర్ వద్ద ఏప్రిల్14వ తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సభను జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభా శాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు పారనంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. వారి కుమారుడు ఉన్నత విద్య అభ్యసించడం అంబేద్కర్ రచించిన రచనలే కారణమన్నారు.

# సమాజానికి అంబేద్కర్ ఓ ఆయుధం





## జయంతిసభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 అక్షిత ప్రతినిధి :**

సమాజానికి అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని శక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అంబేద్కర్ ఒక స్పూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. అనేక కష్టాలు, అవమానాలు ఎదుర్కొని తమ జాతి అభ్యున్నతితోపాటు పేద ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని గుర్తు చేశారు. జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం కాదని ఆయన చూపిన మార్గాన్ని పాలకులు అవలంబించినప్పుడే నిజమైన నివాళ్ళు అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగంలోని సంక్షేమ పథకం ఫలాలు పేదలకు అందుతున్నాయని చెప్పారు. ప్రపంచానికి బుద్ధిజం, మార్క్సిజం, అంబేద్కరిజం మాత్రమే అవసరమని చెప్పారు. వీరి దారినే పేద ప్రజలకు నిజమైన న్యాయం అందుతుందని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి జిల్లా నాయకులు రవినాయక్, పోలేబోయిన వరలక్ష్మి, ఆయూబ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, మాధవ్ రెడ్డి, నాయకులు దేశిరం నాయక్, పిల్లుట్ల సైదులు, రాంచంద్రు, పాపిరెడ్డి, అరుణ, పులమ్మా, కరిమున్నిసా బేగం, శ్రీను, రామారావు, వెంకన్న పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్‌ని ఆచరించాలి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అంబేద్కర్134వ జయంతి పురస్కరించుకొని చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలు చేసినారు. అనంతరం ఎమ్మెల్యే పళ్ళ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కెసిఆర్ 14 సంవత్సరాల నిరీక్షణకు ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సాధించుకున్నామని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ నీ ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోలీడర్ మంగోల్ చంటి, మాజీ ఎంపీపీ లు ఉల్లం పల్లి కరుణాకర్, మేడిశెట్టి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య, నాయకులు తాడెం రంజిత కృష్ణమూర్తి, పచ్చి మడ్ల సిద్ధిరాములు గౌడ్, బిరెడ్డి ఇన్నారెడ్డి, పచ్చి మడ్ల మానస , మీసా పార్వతి, కోతి దాసు,శనిగరం లక్ష్మణ్, కనకయ్య, అమర్, సాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో భారతీ నగర్ డివిజన్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలవేసి సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నందా రెడ్డి, రజిని శరత్, నాగేశ్వరావు. శ్రీనివాసరావు, నారాయణరావు, రాఘవేందర్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్,కే లక్ష్మణ్ సొసైటీ సెక్రెటరీ. రాములు యాదవ్,జి మల్లేశం,శంకర్ చౌదరి,ఎల్లారెడ్డి, కనకరాజు, యాదగిరి, కిషోర్,మహిళా సోదరీమణులు శైలజ,రాజేశ్వరి,మల్లేశ్వరి, సప్నా సింగ్.,నంద కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఆలేరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య. యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, హేమేందర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర మల్లేష్, యాదవ్ గౌలికర్, అరుణ, రాజేష్ బిట్టు హరీష్, కాటబత్తిని ఆంజనేయులు, బరిగే రామచందర్, బూడిద భాస్కర్, గుడ్ల నరేష్, బుగ్గ ఆంజనేయులు, హరిప్రసాద్, బూడిద మధు, మహమ్మద్ సలాం, బోజ సాంబేష్, మిట్ట చందర్, మోత్కుపల్లి నవీన్, మూకర్లా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అపూర్వం... అద్వితీయం

### 25 ఏళ్ల తదుపరి ఒకే వేదికపై.....

### 'జెడ్పీహెచ్ఎస్' సోమారం

**నేరేడుచర్ల, అక్షిత న్యూస్ :**

సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల మండలంలో సోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) పూర్వ విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. జెడ్పీహెచ్ఎస్' సోమారంలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థులంతా 25వసంతాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని గత మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలు, అర్హత, అంకితభావం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులంతా తాము చదువుకున్న పాఠశాలలో పనిచేస్తున్నారని అన్నారు. ఉత్తమ విద్యను అందించి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలువేసిన పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులందరూ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు జ్ఞాపికలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెరమయ్య, ఎలీషా, పూర్వ విద్యార్థులు మతీన్, ఉపేందర్, వెంకన్న, ఖాజామైనోద్దీన్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

## -పలువురు వక్తల డిమాండ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వక్ఫ్ సవరణ చట్టం కేవలం మైనార్టీల పై మాత్రమే కాదు ఇది భారత రాజ్యాంగం పైన దాడి వంటిదని పలువురు వక్తలు తీవ్రంగా విమర్శిస్తూ రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉప సంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగం ప్రజాస్వామ్యం కు తీరని విఘాతాన్ని కలిగించే చర్యగా పేర్కొంటూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రకటిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళు లర్పిస్తూ తమ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ ఇది కేవలం ముస్లిం మైనార్టీ లకు మాత్రమే సంబంధించిన విషయం కాదని మీ అందరికీ సంబంధించిన విషయం భారత రాజ్యాంగం ప్రకారం భారత ప్రజాస్వామ్య విధానాల ప్రకారం ఒకరి హక్కులను విఘాతం కలిగించే చర్య చేపట్టడం అంటే వారి హక్కుల పై దాడి చేయడమే అని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టాన్ని ఉప సంహరణ చేసుకునే వరకు తమ ఉద్యమం తమ పోరాటం శాంతియుతంగా సామరస్యంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రైతుల చట్టాలను ఏ విధంగా రద్దు చేశారో అదేవిధంగా ఈ వక్ఫ్ చట్టాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విభజన రాజకీయాలకు తెర లేపే క్రమంలో ఈ చట్టం ను ప్రవేశపెట్టారని ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేంతవరకు తాము విశ్రమించమని స్పష్టం చేశారు. సిపిఎం నాయకులు వై విక్రమ్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల పక్షాన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. బూటకపు రాజకీయాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇలాంటి రాజకీయాలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు. సిపిఐ నాయకులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు వారి పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు వారి న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త న్యాయానికి నిపుణులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ వక్ఫ్ పై యు పీ ఐ ప్రభుత్వ హాయంలో చేసిన సవరణ ల విషయంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవం తో కూడి ఉందని ఆరోపించారు. ఇది ముస్లింల వ్యతిరేకత తో పాటు రాజ్యాంగం ప్రజాస్వామ్యం పై పాషవిక దాడి వంటిదని విమర్శించారు. శాంతియుతంగా సామరస్యంగా ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సూచించిన విధంగా తమ ఆందోళన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అన్ని మసీదుల బాధ్యులు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా సభ్యులు పార్టీల నాయకులు ఇతర సంఘాల ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుమారు గంట పాటు జరిగిన ఈ నిరసన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు నివ్వకుండా ప్రశాంతంగా జరగడం పట్ల పలువురు పలువురు అభినందనలు ప్రకటించారు. భవిష్యత్తులో కూడా జరగబోయే ఉద్యమాలు, పోరాటాలకు ఇదే విధమైన స్ఫూర్తితో , అంకిత భావంతో సంఘీభావం పలకాలని ఆకాంక్షించారు. కాగా ఈ కార్యక్రమంలో సిపిఎం కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ జబ్బార్ చోటేబాబా షేక్ అబ్దుల్ రషీద్ ఖమర్ షౌకత్ అలీ ఆశ్రఫ్ వి లక్ష్మీనారాయణ ముఫ్తీ రవ్వుఫ్ ఐలే హదీస్ నాయకులు అజారుద్దీన్ ఆ హసన్ ఐలే సున్నత్ నాయకులు ఖాద్రి జే ఐ హెచ్
నాయకులు ఖలీల్ అహ్మద్ ఖాన్ జమీల్ అహ్మద్ ఖాన్ ఎంపీజే ఖాసీం తదితరులు పాల్గొన్నారు.







# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్,ఎంఈఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ సుదీర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి,గొప్ప దార్శనికుడు, భారతదేశ దిక్సూచి, అందరివాడైన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రత్నవరంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్థానిక గురుకుల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు నివాళు లర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల వారు చేయించాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎంఎస్ఎం పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు..

నంగునూరు,అక్షిత ప్రతినిధి: నంగునూరు మండలం నర్మెట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి డిజె తో ఊరు మొత్తం ర్యాలీ నీ తీశారు. ఊరు మొత్తం జై భీమ్ నినాదల తో మారు మోగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంధమల్ల కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ అణగారిన కులాలను సమాజంలో సమానంగా ఈరోజు ఉన్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని కులాలు, మతాలు భారతదేశంలోని ఉన్నాయి. ఈ దేశ సంపదను అన్ని కులాల వారు భారతదేశ ప్రతి పౌరుడు సమానంగా అనుభవించాలంటే భారత రాజ్యాంగం ఉండవలసిందే అన్నారు. భారత రాజ్యాంగం ఉన్నంతకాలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను మర్చిపోమని చెప్పారు. భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా ఏదో ఒక లబ్ధిని పొందుతున్నావారే కానీ భారత రాజ్యాంగం కొన్ని కులాలకే రాశారు. అనుకోవడం వారి మూర?త్వమే అన్నారు. భారత రాజ్యాంగని రక్షించుకోవడమే ప్రతి పౌరుడి లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పూర్ర రాజు, ప్రధాన కార్యదర్శి మాంకల రాజు, కార్యదర్శి లింగంపల్లి రాజు, కోశాధికారి గంధ మల్ల చిరంజీవి,గ్రామ సెక్రెటరీ సురేష్ రెడ్డి, పాత కమిటీ సభ్యులు, బాబు జగ్జీవన్ రావు కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది, అంబేద్కర్ సంఘం సభ్యులు కాలనీవాసులు, మహిళలు బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి, పార్టీల అధ్యక్షులు, నాయకులు వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ అన్న జన బంధువు నీవన్న "పాట ఘనంగా ఆవిష్కరణ






## ప్రజా సేవకు అంకితమైన నాయకుడిపై స్ఫూర్తిదాయక గీతం

**శేరిలింగంపల్లి ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పరమైన విశిష్టతను పురస్కరించుకుని రూపొందించిన "యలమంచి ఉదయ్ కిరణ్ అన్న జన బంధువు నీవన్న%ొ%పాట ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాటను విడుదల చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతం, యువతకు స్ఫూర్తినిచ్చేలా, నాయకత్వ లక్షణాలను ఆవిష్కరించేలా రూపొందింది. యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు. సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు, జి హెచ్ ఎం సి కార్మికుల కు అన్నదాన కార్యక్రమాలు, ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు, యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ పేద విద్యార్థుల ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్ వారికి అన్నదాన కార్యక్రమంరాజకీయ కార్యకలాపాల్లో చురుకైన పాల్గొనడం: కాంగ్రెస్ పార్టీకి అంకితమైన కార్యకర్తగా, ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విశేష బాధ్యతను తీసుకున్నారు. గణతంత్ర వేడుకలు, రైతు రుణ మాఫీ వార్షికోత్సవాలు, రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు, డివిజన్ కార్యకర్తల పుట్టినరోజుల సన్మానాలు, రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యక్ష చర్యలు, వినాయక మండపాల సందర్శనలు, దేవాలయ కార్యక్రమాలు, అన్నదానాలు పాట విడుదల సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ: యలమంచి ఉదయ్ కిరణ్ యువతకు ఆదర్శంగా నిలిచే నాయకుడని, సమాజానికి సేవ చేసే లక్ష్యంతో ముందుకుసాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం స్ఫూర్తిగా, సామాజిక సేవల పరంగా మార్గదర్శిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: యలమంచి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీమ్ యలమంచి సభ్యులు, నియోజకవర్గ ప్రముఖ నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి ,కృష్ణ గౌడ్, సాజిద్ , మియాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాంద్ర రాంచందర్ గారు, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్ , వినోద్, శ్రీకాంత్ , గురువులు, సుబ్బరాయుడు, వెంకటేశ్వ రావు, బాల మురళి, శ్రీనివాస్ ,వీరభద్రరావు , వీజేఆర్ సుబ్బారెడ్డి, డి రమణ, నాగరాజు, నాయుడు, సుబ్బారెడ్డి, పవన్, వంశీ, ప్రవీణ్, చారి, సాయి, వినోద్, అభిరామ్, శ్రీకాంత్ చౌదరి, కృష్ణ రెడ్డి, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు..సహా పలువురు కార్యకర్తలు మరియు యువత భారీగా హాజరయ్యారు.

# ఎంపీడీవో ఆఫీస్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మండల ప్రజా పరిషత్ ఆత్మకుర్ ఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె రాములు నాయక్,ఏ. లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

### జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్, తరిగొప్పుల, జనగామ మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ మండలంలోని పెంబర్తి, సిద్దంకి గ్రామాల్లో, లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. ఈ క్రమంలో చిల్పూర్ మండలంలో వరి పంట 1010 ఎకరాల్లో, దేవరుప్పుల మండలంలో వరి పంట 88 ఎకరాల్లో, మామిడి తోట 4 ఎకరాలతో కలిపి మొత్తం 92 ఎకరాల్లో, జనగామ మండలంలో వరి పంట 2291 ఎకరాల్లో, మామిడి తోట 367 ఎకరాలతో కలిపి మొత్తం 2658 ఎకరాల్లో, కొడకండ్ల మండలంలో వరి పంట 74 ఎకరాల్లో, లింగాల ఘనపురం మండలంలో వరి పంట 240 ఎకరాల్లో, మామిడి తోట 125 ఎకరాల్లో, పాలకుర్తి మండలంలో వరి పంట 280 ఎకరాల్లో, తరిగొప్పుల మండలంలో వరి పంట 60 ఎకరాలతో కలిపి వరి పంట 4043 ఎకరాల్లో, అలాగే మామిడి తోటలు 496 ఎకరాల్లో మొత్తం 4539 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఏడీఏ వసంత, ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ (బి) నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్ (బి) నందు హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని ఆటంకాలు వచ్చినా, బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో చదువును కొనసాగించాలని భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదగాలని చెప్పడం జరిగింది. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, భారత రాజ్యాంగం ప్రతులను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది జీ.నరేష్ జి.వెంకన్న ఎ.విజయ్ కె.మహేష్ పాల్గొన్నారు.



# అమెరికా వెళుతున్న పోటు కోటేశ్వరరావుకు అభినందనలు తెలిపిన అధికారులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

వివిధ పనుల నిమిత్తం అమెరికాకు వెళుతున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పోటు కోటేశ్వరరావు దంపతులకు వారి స్నేహితులు ఎయిర్ పోర్ట్ లో పుష్పగుచ్ఛం అందజేసే సెండ్ఆఫ్ తెలియజేశారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను అక్కడ ప్రజలకు గొప్పగా వివరించాలని కోరారు వారి వెంట మున్సిపల్ కమిషనర్ నల్లమల బాలకృష్ణ, తాళ్లూరి జగన్, మోహన్, ఇంటూరి రమేష్ , పట్టావెంకట్ నారాయణ ,మందపల్లి శ్రీనివాసరావు, తాళ్లూరి శేఖర్ ,మందపల్లి రవి ,లెనిన్, శేఖర్, తాళ్లూరి ప్రసాద్ తదితరు ఉన్నారు.



# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రవి కుమార్ యాదవ్‌చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

.మియాపూర్ డివి జన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆద్వర్యంలో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్, కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు ,జి.హనుమంతు, శేఖర్ దాసు, మరియు బేడ బుడగ జంగం జన సంఘం నాయకులుకప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక శకుంతల థియేటర్ ముందు ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిజెపి సీనియర్ నాయకులు మరియు పట్టణ అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు135 వ జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు ఇందులో భాగంగా నిన్న దేశంలో ఉన్న అన్ని అంబేద్కర్ విగ్రహాలను నీటితో పాలతో శుభ్రం చేసినట్టుగా తెలిపారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అంబేద్కర్ జన్మించిన మావో పట్టణములోని వారి నివాస గృహాన్ని పంచ తీర్థ పేరుతో అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు అంబేద్కర్ జీవితం ఎందరికో ఆదర్శనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమము లో బీజేపీ సీనియర్ నాయకులు కనగాల వెంకట్రామయ్య నూనె సులోచన అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఓబీసీ మోర్చా నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ సీనియర్ నాయకులు యదా రమేష్ జిల్లా కౌన్సిల్ నంబర్ సాతులూరి హనుమంతరావు సూర్యాపేట జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కొండ్లె. రవి కుమార్ నాయకులు చిట్టిబాబు దళితమోర్చ నాయకులు వంగల పిచ్చయ్య దళితమోర్చ నాయకులు పిడతల శంకర్ సీనియర్ నాయకులు పోలా సురేష్ చిలుకూరు శ్రీనివాస్ మల్లెబోయిన వెంకటేష్ బాబు జిల్లా జనార్ధన్ ఓరుగంటి పురుషోత్తం నాగేంద్రచారి బీజేపీ నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



# నెక్కొండ మండలంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**నర్సంపేట : అక్షిత ప్రతినిధి**



రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని నెక్కొండ మండలం లో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఉదయం నుంచే ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సూచనలు నేటికీ ఆదర్శనీయమని వారు అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. దళిత సంఘాలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించగా, యువకులు అంబేద్కర్ ఆశయాలను చాటిచెబుతూ నినాదాలు చేశారు. పలు చోట్ల అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రసంగాలు, సాంస్కృతిక అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.మండలంలోని కాంగ్రెస్. బిజెపి. టిఆర్ఎస్. ఇతర రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు. వారంతా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.అంతేకాకుండా, పలు స్వచ్ఛంద సంస్థలు పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాయి. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గుడిసెలో సన్న బియ్యం భోజనం...

## ముఖ్యమంత్రి రేవంతన్నకు కృతజ్ఞతలు...

## ఆరిఫా కాసిం భార్యాభర్తలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు....

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

చిన్న నాటి నుండి నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపునిండా తినలేని మాకు... సన్న బియ్యంతో మా కుటుంబానికి... సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంతన్నకు కృతజ్ఞతలు... జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన భార్య భర్తలు ఆరిఫా ఖాసీం అన్నారు . సోమవారం తన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం... మా కుటుంబానికి ఎంతో సంతోషమని... భార్యాభర్తలు ఆరిఫా కాసిం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెట్టిన భార్యాభర్తలను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా వెంకన్న, మండల ఇన్చార్జ్ పూర్మ ఆగం రెడ్డి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి, జంగిటి విద్యా నాథ్, ఆరగొండ పరుశు రాములు, గిద్దల రమేష్, చల్లా సంతోష్ రెడ్డి, నరసింహా యాదవ్, కాగిత గణేష్, మహిళా కాంగ్రెస్ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ , మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, చేర్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వంగా జయ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తడిక లింగం, పాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా మన భారత రాజ్యాంగం నిలిచిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సమ సమాజం కోసం అందరికీ సమాన హక్కులు అవకాశాలు కల్పించడం కోసం డాక్టర్ అంబేద్కర్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు. స్వతహాగా మేధావి అయిన అంబేద్కర్ న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు.అప్పట్లో అంటరాని కులాలుగా అసమానతకు గురైన వాళ్లు విద్యాపరంగా అభివృద్ధి చెందితేనే వాళ్ళు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా బలపడి వారి సమస్యలకు పరిష్కారం పొందగలుగుతారని వాధించిన మహానీయుడు అంబేద్కర్ అని తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు,సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ.1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారత రత్నను ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత భారతదేశ పౌరులుగా మనందరి పైన ఉందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే భారతదేశం సురక్షితంగా ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారన్నారు అంబేద్కర్ స్ఫూర్తితో సమసమాజ లక్ష్యంతో అందరికీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం గా కొనసాగుతుంది అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు పలుగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులుకార్యకర్తలు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు అండగా నిలవడమే నా ప్రధాన లక్ష్యం



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

నిరుపేదల అండగా నిలవడమే ప్రధాన లక్ష్యం అని ఎండి ఆరిఫ్ అన్నారు తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన ఎద్దుల లక్ష్మయ్యకు హోలీ పండుగ రోజు మాదాయ పల్లి గ్రామానికి చెందిన బయ్య వెంకటేష్ ట్రాక్టర్ తో రెండు కాళ్లపైకి ఎక్కియడంతో ఒక కాలుకు ఆపరేషన్ అయిన్ది అనంతరం లక్ష్మయ్య ఉపాధిని కోల్పోయాడు తన భార్య పనులు లేక ఇంటి దగ్గరే ఉండిపోవడంతో పూట గడవడం కష్టంగా మారింది ఇట్టి విషయాన్ని గ్రామ యువకుల ద్వారా తెలుసుకున్న ఎండి ఆరిఫ్ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్యకు ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కూడా లేని పరిస్థితిలో ఉన్నారు నా వంతు సహాయంగా నేను ఎంతో కొంత చేశాను పేద ప్రజల పైన దయ ఉన్న రాజకీయ నాయకులు ఇతనికి ఎంతో కొంత సహాయం చేయాలని నేను కోరుకుంటున్న ఈ కార్యక్రమంలో సత్యం,రాజు, రమేష్,శ్రీశైలం, రవి, వెంకటేష్, ప్రసాద్, బాలస్వామి, శంకరయ్య,కిరణ్, పవన్, తదితరులు ఉన్నారు.

# జనగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

## జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రపంచ మేధావి, రాజ్యంగా నిర్మాత లిడా.బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి... లి సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన... జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు... ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో ఎంపిడివో మాతంగి రమేష్,కార్యాలయం సూపరింటెండెంట్ అమీర్ అలీ,సీ.సహాయకులు వెంకట్ రెడ్డి, శంకర్ చారి,ఉమా మహేశ్వర రావు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు,అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూరు ఎం: మండలంలోని కొరటికల్ రేగులకుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మామిడి పంట నష్టపోయిన సామ లక్ష్మా రెడ్డి తోటను , వరి పంట నష్టపోయిన మధుగాని అంజయ్య రైతుల వరి పొలాలను పరిశీలించారు,ఇంకా ఎవరైన నష్టపోయిన రైతులు ఉంటే వారి పంట పొలాలను పరిశీలించి పంట నష్ట వివరాలను సేకరించి రిపోర్ట్ ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.బాధిత రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల నాయకులు బాషబోయిన పాపయ్య , మామిడి మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాబా సాహెబ్ డా,అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ కాశీబుగ్గ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జయంతి ని పురస్కరించుకొని నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఆశయాలను ఆచరణలో పెడితే.. మానవుడే మహనీయుడవుతాడని.ఇదే అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతమని,అదే ఆయనకు మనమిచ్చే నిజమైన ఘన నివాళనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

# డేర్ కళాశాల చైర్మన్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అణగారిన వర్గాల ప్రజల బానిస సంకెళ్ళను తెంచి దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం మనుషులందరూ సమానులే అని సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ తోపాటు మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

భారతరాజ్యాంగసృష్టికర్తఅణగారిన వర్గాలప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్అంబేద్కర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లుఅన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ స్థానిక నాయకులతో కలిసిపూలమాల వేసినివాళ్ళర్పి ంచారు.అనంతరంవారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక పుస్తకం కాదని, దేశ ప్రజల బ్రతుకులను మార్చేగ్రంథమని, ఎన్నోకష్టాలను అవమా నాలను ఎదుర్కొనిస మాజంలో అసమానతలు రూపుమాపిఅజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానజ్యోతులువెలిగించి ఓటు అనే ఆయుధాన్ని హక్కుగా మనకిచ్చినఅంబేద్కర్ కీర్తిప్రతిష్ట లుసూర్యచంద్రులున్నంతవరకు సజీవంగా ఉంటాయన్నారు. అణ గారిన అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్లుకల్పించిచదువుతోనే సమాజంలోమార్పు వస్తుందని యువతను మేల్కొల్పిన మహాను భావుడు అంబేద్కర్ అని అన్నారు. జ్ఞానం వైపుదారిచూపుతూమనందరి కీస్వేచ్ఛవాయువులుఅందించిన మేధావి భారతీయులందరు కుల మత జాతి వర్ణవివక్షతలకు తావు లేని భారతావనిలో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్న గొప్ప తత్వవేత్త బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అదే విధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను సోమవారం మాడ్గులపల్లి, వేములపల్లి మండలాలలోని వివిధ గ్రామాలలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు చిత్రపటాలకు పూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈకార్య క్రమంలోతాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షు లు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాలి కాంతా రెడ్డి,బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సిపిఎం మండల కార్య దర్శులు పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు పుట్టల కృపయ్య, పుల్లెంల నరసింహ,నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, పాదూరి గోవర్ధని, మంగ యాదగిరి,నాగవెల్లి మధు, జెర్రిపోతులరాములు గౌడ్, గంజి శ్రీనివాస్, రావు యల్లారెడ్డి, షేక్ మౌలాలి, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి,కట్టా శ్రీనివాస్ రెడ్డి,బట్టు మాధవ రెడ్డి,ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్,మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామరాజు, జిల్లా అధ్యక్షుడు బొప్పని నాగేష్, చింతమళ్ళఆనంద్ కుమార్, సుధాకర్, బొజ్జ శ్రీను, పాతాని శ్రీను, చలబట్ల ప్రణీత్ రెడ్డి, సైదులు గౌడ్, నిమ్మల గణేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇస్రాత్ బేగం, భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వల్లపుదాసు ప్రణవ్, ప్రధాన కార్యదర్శి వల్లపుదాసు అశోక్, సహాయకార్యదర్శి వల్లపుదాసు శ్రీకాంత్, కార్యదర్శి వల్లపుదాసు వేణు, ప్రతాప్, సురేందర్, సతీష్, యాదగిరి పోతురాజు సురేష్, యాదగిరి, శ్రీనివాస్, జావీద్,రహీం, ఖాలీల్, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో రహీం టెక్ జోన్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభం

## -టెక్ జోన్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండల కేంద్రంలో కూసుమంచి రోడ్డులో రహీం టెక్ జోన్ ఆన్లైన్ సర్వీసెస్ ని నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి మండల వాసులకు ఖమ్మం వెళ్లకుండానే



ఆర్టీవో సంబంధించిన అన్ని సర్వీసులు అందించాలన్నారు. టెక్ జోన్ నిర్వాహకులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు టెక్ జోన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు షేక్ రహీం షేక్ యాసిన్ లు మాట్లాడుతూ ఇంటర్నెట్ సర్వీస్ జిరాక్స్ ఆన్లైన్ అప్లికేషన్స్ తో పాటు అన్ని రకాల ఆర్టీవో సర్వీసులు వాహన రిజిస్ట్రేషన్ లైసెన్స్ వాహన ఇన్సూరెన్స్ రోడ్డు టాక్స్ వాహన ఫైనాన్స్ అన్ని సర్వీస్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఎండి వాజిద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య మండల మైనార్టీ సెల్ నాయకులు ఖాజా మియా బోదులబొండ సొసైటీ చైర్మన్ అనంతు కాశయ్య బోదులబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల నాగార్జున అహ్మద్ (ఆర్ఎంపి) అడ్వకేట్ రహీం మీసా నాగేశ్వరరావు లింగరాజు పాల్గొన్నారు.

